18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | పేజీలు 9

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి ఆహ్వానించారు. ఆదివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన టీటీడీ ఈఓ, అదనపు ఈఓ ఆయనకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించారు.శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, వేదపండితులు ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయనకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించారు.



## కామధేనువాహనంపై వరసిద్ధుని దర్శనం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 18 వతేది బుధవారం నుంచి వైభవంగా జరుగుతున్న ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి కామధేనువాహనంపై సిద్ధిబుద్ధిసమేత వరసిద్ధి వినాయకస్వామివారు కాణిపాకం గ్రామ పురవీధులు గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనం మిచ్చారు. ఈనెల7 వతేది శనివారం నుంచి వైభవంగా జరిగిన స్వామివారి 18వతేది బుధవారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ఆరంభమయ్యాయి. ఆలయ ఉత్సవ ఉభయదార్లుగా కాణిపాకం గ్రామానికి చెందిన నాయణ బ్రహ్మణ వంశస్తులు ఉభయదార్లుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయ ఉభయదార్లు పగలు స్వామివారి మూల విరాట్‌కు వివిధరకాల పరిమిళ సుగంధద్రవ్యాలతో ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయంలో గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, అనివేటి మండపం,బంగారు ధ్వజస్థంభం శుభద మండపం, వంటి ప్రదేశాలను వివిధరకాల పరిమిళ పుష్పాలతో, మామిడి తోరణాలతో, అరటి బొద్దెలుతో సర్వాంగా సుందరంగా అలంకరించారు. అనంతరం రాత్రి వివిధ రకాల పరిమిళ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో శోభయ మానంగా అలంకరించిన కామధేనువాహనంపై వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవమూర్తులను ఉంచి కాణిపాకం పురవీధులుగుండా మంగళవాయిద్యాలు, నదుమా భణచాంచాలు పేలుస్తూ ఘనంగా ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్, ఏఈఓలు విద్యాసాగర్ రెడ్డి, రవీంద్రబాబు, ఎస్వీ క్రిష్ణా రెడ్డి, హరి మాధవరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యన్.సోమశేఖర్, ఉప ప్రధాన అర్చకులు కె.ధర్మేశ్వర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఆలయ సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసులతో పాటు ఆలయ సిబ్బంది, ఆలయ ఉభయదార్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి ఆమడ దూరంలో అరుంధతి వాడ



నడిబొడ్డునున్నా... వసతులు సున్నా

తప్పని అరుంధతి వాసుల కష్టాలు పట్టించుకునేవారేరీ .?

పట్టించుకోని పాలకులు, అధికారులు

రోడ్లు వసతులు కల్పించాలని కాలనీ వాసులు వేడుకోలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పేరు గొప్ప ఊరు దిబ్బ అంటే ఇదే మరి. అన్ని వున్నా అల్లుని నోట్లో శని అన్నట్టుగా ఉంది అరుంధతి కాలనీ పరిస్థితి. తరాలు మారిన తలరాతలు మారని దళిత వాడలు నేటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా దళితవాడ పల్లెల్లో దళితులకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్య ఫలాలు అందని ద్రాక్షగానే ఉన్నాయి. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది రాజకీయ నాయకులు, అధికారులుమారినా దళితుల జీవితాల్లో మాత్రం వెలుగురేఖ నిండలేదు. నాటికీనేటికీ దళితుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉంది. దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో మాత్రం అభివృద్ధి శూన్యం. **దళిత వాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి....** ప్రజా ప్రతినిధులు ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే కన్పిస్తుంటారని ఓజిలి మండల కేంద్రంలోని దళితవాడ వాసులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధికి నోచుకోలేదు. ఏళ్ల తరబడి నివసిస్తున్న ఈ దళితవాడలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంతమంది ప్రజా ప్రతినిధులు మారిని తమ తలరాతులు మారడం లేదని వాపోతున్నారు. సర్పంచులు మారినప్పటికీ గ్రామాభివృద్ధి మాత్రం జరగడంలేదని చెబుతున్నారు. గ్రామాల్లో కనీసం సౌకర్యాలు ఉన్నాయా, నీటి సౌకర్యం, రోడ్డు, కరెంటు ఇటువంటి కనీస అవసరాలు కూడా ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరల ఎన్నికలు వస్తే తప్ప కన్పించరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77ఏళ్లు కావస్తున్నప్పటికీ ఓజిలి అరుంధతి వాడ కాలనీ నేటికీ అభివృద్ధికి నోచుకోలేదంటే పాలకుల పనితీరు ఏ విధంగా ఉందో వీటిని చూస్తే అర్థం చేసుకోవచ్చు. ప్రసంగాలకే పాలకులు పరిమితమవుతున్నారే తప్ప ఆచరణలో ఎక్కడా కానరావడం లేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి. ఈ కారణంగా ఓజిలి అరుంధతి వాడ కాలనీ వాసులకు అవస్థలు తప్పడం లేదు.

ఓజిలి మండల కేంద్రంలోని అరుంధతి వాడకాలనీ కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమాట దూరంలో ఉన్నది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఓజిలి పంచాయతీ పరిధిలోని అరుంధతివాడ కాలనీ

మిగతా 2లో

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కార్డెన్ సెర్చ్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాలతో ఆదివారం ఉదయం నుంచి జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు పోలీసులు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ చేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు చేశారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పలు రకాల నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ చేశారు. స్థానికులతో గ్రామ సభలు నిర్వహించి సమాజంలో జరిగే నేరాలపై, సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు వాటి పర్యవసానాలు, నూతన చట్టాలు, రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, హెల్మెట్ ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పోలీసులు ఈరోజు తెల్లవారుజామున శ్రీకాళహస్తి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వియ్యంపల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను నిర్వహించి, ఎలాంటి రికార్డులు లేని 15 వాహనాలను సీజ్ చేసి శ్రీకాళహస్తి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శ్రీసిటీ డిఎస్‌పి పైడేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు తెల్లవారుజామున శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో రామచంద్రాపురం గ్రామంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు



మిగతా 2లో

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం... ముగ్గురు మృతి

సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఎస్పీ వి.రమణకుమార్ పరామర్శ



వివరాలు 8లో

## ఎర్ర మట్టి అక్రమ రవాణాపై ఆంక్షలు

తహశీల్దార్ లక్ష్మీనారాయణ సూర్య కథనానికి స్పందన


విచ్చలవిడిగా ఎర్రమట్టి అక్రమ రవాణా.

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలంలో ఎర్రమట్టి అక్రమరవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ లక్ష్మీనారాయణ సూర్యదినపత్రిక కథనంకు స్పందించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారులు నిర్మాణానికి ఎర్రమట్టి తోలకం మాపర్మిషన్ ఉంటేనే ఎవరైనా రవాణా చేయాలి. వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.



## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కార్డెన్ సెర్చ్

(మొదటిపేజీ తరువాయి)

చేసి, ఎలాంటి రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. గూడూరు డిఎస్పి ఆధ్వర్యంలో గూడూరు సబ్ డివిజన్ పోలీసులు ఈరోజు తెల్లవారుజామున గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో టిడ్కో హౌసింగ్ కాలనీ లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, సరైన రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయుడుపేట డిఎస్పి ఆధ్వర్యంలో నాయుడుపేట సబ్ డివిజన్ పోలీసులు ఈరోజు తెల్లవారుజామున పెళ్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వడ్డి పాలెం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించి, సరైన రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి పెళ్లకూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పుత్తూరు డిఎస్పి ఆధ్వర్యంలో పుత్తూరు సబ్ డివిజన్ పోలీసులు ఈరోజు తెల్లవారుజామున నాగలాపురం పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించి, సరియైన రికార్డులు లేని 15 వాహనాలను సీజ్ చేసి నాగలాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరుపతి డిఎస్పి వెంకటనారాయణ ఆధ్వర్యంలో తిరుపతి సబ్ డివిజన్ పోలీసులు ఈరోజు తెల్లవారుజామున తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించి, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి, తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్థానికులతో సమావేశమై స్థానిక సమస్యల గురించి తెలుసు కున్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 80999 99977కు లేదా డైల్ 100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో శ్రీకాళహస్తి, శ్రీసిటీ, పుత్తూరు, గూడూరు, నాయుడుపేట, తిరుపతి సబ్ డివిజన్‌ల సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందికి జరిమానా : సీఐ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందికి ఒక లక్ష అరవై వేలు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ నిత్యాబాబు తెలిపారు. చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయి నాథ్ ఆదేశాల మేరకు చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు నిన్నటి దినం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 16 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో నిన్నటి రోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ ఉమా దేవి వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం ఒక లక్ష అరవై వేలు జరిమానా రూ.ల ఫైన్ విధించడం జరిగిందని, ఈ తొమ్మిది నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 322 మందికి సుమారు 27 లక్షల రూపాయల ఫైన్ విధించడం జరిగిందన్నారు.



రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లాలోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది.మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10వేలు జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ. 15వేలు లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ట్రాఫిక్ సీఐ నిత్యా బాబు తెలిపారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో అరుంధతి వాడ

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధికి నోచుకోలేదు. రోడ్డు లేక 30 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు, పాలకులు మారినా ఈ అరుంధతి వాడ కాలనీ స్థితిగతి మారడం లేదు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి. కానీ నేటికి మారుమూల గ్రామంలో రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. వర్షాకాలం వస్తే ఈ కాలనీకి వెళ్లాలంటే రోడ్డే ఉండదు. ఉన్న మట్టి రోడ్డు వర్షానికి వరదల్లో మట్టి కొట్టుకు పోతుంది.ఎటు వెళ్లాలో తెలియక కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అరుంధతి వాడ కాలనీని పాలకులు గాని, ఇటు అధికారులు గానీ, పట్టించు కోవడం లేదని అరుంధతివాడ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షకాలం వస్తే కట్టపైనా రోడ్డు దారులు బురమయంగా మారి గుంతలు పడి ప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని అరుంధతి వాడ కాలనీ ప్రజలు వాపోతున్నారు. బురద రోడ్డుపై కాలి నడక కూడా సాగడం లేదు వాహనాలు దెబ్బతినడం, గుంతల్లో ఇరుక్కుపోవడం, అత్యవసర అనారోగ్య సమయాల్లో హాస్పిటల్ కు సైతం వేళ్ళలేని దుస్థితి నెలకొంటుందని కాలనీవాసులు వాపోతున్నారు. దీంతో ఏకంగా తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కావాలంటూ గ్రామస్తులు అధికారులను పాలకులకు విన్నవించుకున్న ఈ కాల నిన్ను పట్టించుకున్న పాపాన పోలేదు అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు..** సరైన రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఏండ్లుగా ఓజిలి అరుంధతి వాడ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. రోడ్లు బాగా లేకపోవడంతో కాలనీ రావాలంటే వృద్దులు, పిల్లలు, వికలాంగులు నరకయాతన



పడుతున్నారు. వర్షాలు ఉన్న సమయంలో అత్యవసర సమయాల్లో ఈ రోడ్లపై వెళ్ళాలంటే నరకం చూస్తున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

### పత్తాలేని అభివృద్ధి పట్టించుకోని,పాలకులు అధికారులు....

ఓజిలి మండలం కేంద్రంలోని కూత వేట దూరంలో అరుంధతి వాడకాలనీలో సీసీ రోడ్లు లేవు. సైడ్ కాలువలు లేవు, వీధిలైట్లు వెలగవుదీంతో వర్షాకాలంవచ్చిందంటే ఇండ్లలోకి వర్షపు నీరు చేరుతుండటంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. చినుకు పడితే చిత్తడిగా మారే మట్టి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో గ్రామాలకు చేరుకోవాలంటే నరకం అను భవిస్తున్నామనికాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయాల్లో భయం గుప్పిట్లో గడుపుతున్నామనికాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు గ్రామ పంచాయతీలకు కేటాయించే నిధుల్లో సగం నిధులు కాలనీ అభివృద్ధికి కేటాయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం పెద్దగుంట అగ్రహారం గ్రామంలో పేదలకు ఆదివారం పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది. నరేంద్రమోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా 6 వరోజు



సేవా కార్యక్రమాలలో భాగంగా పేదలకు అనేక మంది పేదలకు ఉపయోగపడే విధంగా అద్భుతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కోలా ఆనంద్ అన్నారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ తన దృఢ సంకల్పంతో అసాధ్యమనిపించిన ఎన్నో పనులను సుసాధ్యం చేసి పేదల సంక్షేమానికి కొత్త రికార్డులు సృష్టించారని కోలా ఆనంద్ వెల్లడించారు. దేశం యొక్క భద్రత, అభివృద్ధి, దేశ ప్రజల ఆత్మగౌరాన్ని పెంపొందించడం పాటు ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని, అందుకు మోడీ అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, ఆయనకు ప్రతి భారతీయుడు తోడ్పాటు అందించాలని కోలా ఆనంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, టిడిపి నాయకులు గాలి మురళీ నాయుడు, రాష్ట్ర ఓబీసీ సభ్యులు ఎస్వీ రమణ, పొందు రెడ్డి, చంద్రా రెడ్డి, మునిరామి రెడ్డి, చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాండ్లకుల ఆత్మీయ సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో ఆత్మీయ ఆత్మీయ సన్మాన సమావేశం ఆదివారం సత్యనారాయణపురం సమీపంలోని వి. హెచ్.కె ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా సినీ, టీవీ సీరియల్ నటుడు బాలాజీ విచ్చేశారు. వారు మాట్లాడుతూ శ్రీకాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలును అందరూ కలిసి విజయవంతంగా చేపట్టాం న్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు కూడా తమ కుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గాండ్ల కులస్తుల అభివృద్ధికి సంక్షేమానికి నిరంతర కృషి చేస్తున్న జగన్నాథం సేవలను కొనియాడారు. శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలలో తమ కులస్తుల చేసిన సహస్ర కలిశాలతో ఊరేగింపు అలాగే స్వామివారికి పాలాబిషేకం, తిరు కళ్యాణోత్సవానికి అనేక ప్రాంతాల నుంచి గాండ్ల కుల బాంధవులు సహకారం మరువలేనిది అన్నారు. అనంతరం గాండ్ల కుల బంధువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం గిరి, శంకర్ మూర్తి, తిరువల్లూరు నారాయణశెట్టి, ఆర్ముగం, నగేష్, శ్రీకాళహస్తి రాజేంద్ర, కుల సంఘ పెద్దలు, అభయ హస్త గోవింద సేవా మండలి, సత్సంగం గురువు చంద్రమౌళి, కొండా రామారావు, శాకం ప్రభాకర్, రోహిత్ సుబ్రహ్మణ్యం, ఆర్టిస్ట్ చంద్రబాబు పాల్గొన్నారు



## బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు. వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించు కోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్ల ను మహిళలు, స్కూల్ విద్యార్థులు ఆదివారం అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఏఇబ్బంది కలగ కుండా ఆలయ ఈఓ ఏకాంబరం తాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప సుధాకర్, రాము, రాజన్న, ప్రసాద్, చిన్న గంగిరెడ్డి, ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, కృష్ణారెడ్డి సుధాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేడు తిరుమల లడ్డూ తయారీలో కల్తీనెయ్యి ఘటనపై మనస్థాపం చెంది ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మాట్లాడుతూ గత పాలకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించడంతో నేడు తమ నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. 11రోజులు ఈదీక్షలో కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ దారుణాన్ని మొదట్లోనే కనిపెట్టలేకపోయామనే ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని ఈ 11 రోజులు లోపల కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి తన దైవత్వాన్ని చాటి చెప్పే విధంగా నిందితులకు తగిన విధంగా శిక్షిస్తారని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ దీక్షకు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆయన బాటలో పలువురు జనసేన నాయకులు దీక్ష చేపట్టనున్నామని తెలియజేశారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మరింత బలోపేతం చేయడానికి పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని ఈనెల 24 నుండి డిసెంబర్ 31 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8.30 నుండి 12 వరకు ఒక గ్రామం, మధ్యాహ్నం 2 నుండి 5 వరకు ఒక గ్రామంలో నిర్వహిస్తామని మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతుల పొలాలను సందర్శించి వారికి అవసరమైనా సాంకేతిక సలహాలు ఇచ్చి రైతులతో మమేకమవ్వడం, వారిని సాంకేతికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వారానికి 2 రోజులు (ప్రతి మంగళవారం, బుధవారం) ఆర్.యస్.కే పరిధిలోని గ్రామాలలో రైతులని కలవడం జరుగుతుందని, ఆర్బికే ఇంచార్జిలు, వ్యవసాయ, అనుబంధం శాఖలా అధికారులు హాజరైవుతారని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నారు.

## శాంతి భద్రతల కోసమే కార్డెన్ సెర్చ్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు అన్నారు. మండల పరిధిలోని వడ్డీ పాలెం గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున కార్డెన్ సెర్చ్ ద్వారా ప్రతి ఇంటినీ పోలీసులు తనిఖీలు నిర్వహించి శాంతిభద్ర పరిరక్షణకు పలు సూచనలు చేశారు. డీఎస్పీ చెంచు బాబు మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసుల కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట రూరల్ సీఐ సంఘామేశ్వరావు, ఎస్ఐ నాగరాజు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



## బృందావన్ స్కూల్లో అష్టావధాన కార్యక్రమం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ పాఠశాల నందు హరివిల్లు లలితకళావేదిక ఆధ్వర్యంలో అవధాని అవదాన ద్యుతి మల్లెల నాగరాజు ఆధ్వర్యంలో అష్టావధాన కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు విజయభాస్కర రావు పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి, పాఠశాల డైరెక్టర్ చిరంజీవి ప్రియ తేజ పాల్గొని వారి యొక్క అమూల్యమైన మంచి మనసుతో అవదానికి, పృక్షకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## అరవింద్ మీనన్‌కి కోలా ఆనంద్ ఘనంగా స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి సభ్యత్వాల నమోదు ఇన్చార్జి మీనన్‌కి ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ స్వాగతం పలికారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు డిల్లీ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో తిరుపతికి తన కుటుంబ సభ్యులతో చేరుకున్న బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్‌కి శ్రీకాళహస్తీశ్వరా స్వామి దేవస్థానం శేష వస్త్రం కప్పి, తీర్థప్రసాదాలుతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ అరవింద్ మీనన్ పశ్చిమ బెంగాల్‌లో అట్టడుగు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు బిజెపి కైవసం చేసుకుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వాలు నమోదు ప్రక్రియకు ఇన్చార్జిగా జాతీయ పార్టీ నియమించిదని కోలా ఆనంద్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, జిల్లా కమిటీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జ్ఞానగారి పోలయ్య, గిరిధర్ సాయి, నాని, చైతన్య రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇది మంచి ప్రభుత్వం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల సచివాలయం వద్ద ఆదివారం కూటమి ప్రభుత్వం వందరోజుల పనితీరు, విజయాలపై కరపత్రాలు విడుదల చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లారామచంద్రారెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మండలంలోని 19 గ్రామ పంచాయతీల నుండి కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున హాజరైనారు. చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల ముందు మనకు ఎవరైతే భవిష్యత్తుని స్తారో, ఎవరైతే మనకు అండగా ఉంటారో, ఎవరైతే మన రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో నడిపిస్తారని అభివృద్ధి ప్రధాత నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారో నేటితో వందరోజుల పాలనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగానే వృద్ధాప్య పించను మూడు నెలలకు కలిపి ఒకేసారి ఇవ్వడం, పెంచిన పెన్షన్లు ఇవ్వడం జరిగిందని, అలాగే వచ్చిన వెంటనే నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయ భర్తిని చేపట్టడజరిగిందన్నారు. ఈ నెల 21 నుండి 26 వరకు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటింకి వచ్చి సంక్షేమ పథకాలు వివరిస్తారని,అప్పుడు మీకేమైనా సమస్యలు ఉంటే వారిదృష్టికి తీసుకొని రావాలని, వాటిని సంబంధిత అధికారులు వెంటనే పరి ష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ప్రదీప్ రాజు, మండల ఉపాధ్యక్షులు రామచంద్ర, లక్ష్మీపతి రాజు, పురుషోత్తం రాజు, వేలూరి సుబ్రమణ్యం, యువ నాయకులు పవన్,గిరి రాజు,పంజాణి పల్లి బాబునాయుడు,చారాల విజయ భాస్కర్ రెడ్డి, ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ హనుమంతునాయక్, ఏపియం నర్సోత్తమ రెడ్డి, ఏపిఓ శ్రీనివాసులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్ ఆద్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



## ప్రజల నమ్మకానికి అనుగుణంగానే పాలన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రం సంక్షోభం నుంచి సంక్షేమపాలన దిశగా అడుగులు వేస్తోందని ఇందుకు కూటమి ప్రభుత్వ 100రోజుల పాలనా ప్రగతే నిదర్శనమని రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు రవియాదవ్ అన్నారు. కార్వేటి నగరం మండలం ప్రభుత్వం తరపున నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి పాలన మొదలుపెడితే ఈ ప్రభుత్వం నూరు రోజుల్లో ప్రజలకు సంక్షేమం అందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా 13 వేలకు పైగా వేదికలతో కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగానే పాలన కొన సాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో వివిధ దశల్లో ఆగిపోయిన పేదల గృహాల పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించి ఇస్తామని మరోవైపు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు. గ్రామాల్లో సమస్యాత్మకంగా మారిన రహదారుల నిర్మా ణానికి స్థానిక నాయకులు చొరవతో పరిష్కారం చూపి తే, ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణం చేపడ తామని హామీ ఇచ్చారు. ప్రభు త్వం గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాల బలోపేతానికి ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఇక పంచాయ తీల పరిధిలోని 14, 15 ఆర్థిక సంఘ నిధుల ను ప్రస్తుత వర్షా బావ పరిస్థితులను గుర్తించుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా వాటికే నిధులు ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు.



## హిందువుల ఎమోషన్ శ్రీవారి లడ్డు

**శ్రీవారి లడ్డు అపవిత్రం జరిగితే మఠా, పీఠాధిపతులు ఏం చేస్తున్నారు.?**
**మీడియా సమావేశంలో కిరణ్ రాయల్ ఆగ్రహం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల క్షేత్రం ఎంతో పవిత్రమైనదని, అలాంటి పవిత్రమైన శ్రీవారి లడ్డు ప్రసాదాలను కల్తీకి చేసి ప్రపంచ హిందువుల ఎమోషన్ శ్రీవారి లడ్డును అపవిత్రం చేసిన వారు శ్రీవారి ఆగ్రహానికి గురికాక తప్పదని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్‌రాయల్ హెచ్చరించారు. శ్రీవారి లడ్డులో జరిగిన కల్తీపై కొందరు మాట్లాడిన మాటలపై ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ముందుగా శ్రీవారి చిత్రపటానికి లడ్డు ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టి జనసేన నేతలు హారతులు పట్టి ఆయన మాట్లాడారు. శ్రీవారి మహా ప్రసాదం లడ్డుపై కించపరిచేలా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లడ్డులో ఆవు నెయ్యిని కల్తికి పాల్పడిన జగన్మోహన్ రెడ్డి వైవి సుబ్బారెడ్డి ధర్మారెడ్డి శ్రీవారికి తలనీలాలు సమర్పించి శాంతియుగంలో పాల్గొని తాము చేసిన పాపాల పరిహారాన్ని చేసుకోవాలన్నారు. శ్రీవారి లడ్డు అపవిత్రం అపచారం జరిగితే మఠాధిపతులు, పీఠాధిపతులు ఏం చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. మఠాలు ఏర్పాటు చేసుకొని మఠాధిపతులు, పీఠాధిపతులు మూడు పువ్వులు ఆరుకాయలుగా వ్యాపారాలు చేసుకుంటూ తన సొంత లాభాపేక్ష, ధనార్జన కోసం పాకులాడుతున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలు తప్పు చేయలేదని భావిస్తే తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పించాలని, తిరుమలలో జరగనున్న శాంతి యాగంలో పాల్గొనాలన్నారు. రోజా, పెద్దిరెడ్డి టిక్కెట్ల బాగోతం బయట పడిందని, మంత్రి హోదాలో రోజుకు వెయ్యి టిక్కెట్లను రోజా, పెద్దిరెడ్డి అమ్ముకున్నారని, రోజా, పెద్దిరెడ్డిలు జైలుకెళ్ళడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు సుమన్ బాబు, మనోజ్, గోపి స్వామి, సుమంత్, శ్రీనివాసులు, సిద్దు, సుధాకర్, శేషాద్రి, భాను, లోకేష్ పాల్గొన్నారు.





## రూ.200 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తాం- ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్ న్యూస్:** మండలంలోని పెంగరగుంట పంచాయతీ కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ప్రగతి పై వివరించారు. అదేవిధంగా పలమనేరు నియోజకవర్గంలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై తెలియజేశారు. పలమనేరు మండలంలోని ముసలమడుగు వద్ద రూ.18 కోట్లతో కుంకి ఏనుగుల టూరిజం హబ్ ఏర్పాటు నియోజకవర్గ కేంద్రంలో రూ. 200 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, సర్పంచ్ భువనేశ్వరి నక్షత్రయ్య, పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్,నాయకులు బాలాజీ నాయుడు, మల్లిశ్వర్ రెడ్డి,రామచంద్ర నాయుడు, వెంకట ముని రెడ్డి, సెల్వరాజ్, రామ్మూర్తి నాయుడు, హేమగిరి, రామచంద్ర, అమరనాథ రెడ్డి, స్వతంత్ర బాబు, పెద్దబ్బ,హరిలతో పాటు మండల శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఆదివారం ఉదయం 11 గంటలకు చిత్తూరు రూరల్ మండలంలోని పెరుమాళ్ కండ్రిగ పంచాయతీలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజ రంజక పాలన సాగించి అందరి మనసులు దోచుకున్నారన్నారు. స్థానిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తారని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ జెడ్పిటిసి గిర్వాణి చంద్ర ప్రకాష్, టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పార్టీ మండల అధ్యక్షులు శశికర్ బాబు, మాజీ ఎంపీపీ జయచంద్ర నాయుడు, ఎన్. రఘు, ఉమ్మడి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

## తిరుపతి సిటీ చాంబర్ సేవలు ఆదర్శనీయం

### - ఉగాది పురస్కారాల ప్రధానోత్సవంలో అతిథులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సేవా దృక్పథంతో సమాజ హిత కార్యక్రమాలు చేపట్టడమేకాక వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులతో సత్కరించి ప్రోత్సహిస్తున్న తిరుపతి సిటీ ఛాంబర్త ఏళ్లుగా తిరుపతి సిటీ చాంబర్ గా అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని పలువురు అతిథులు కొనియాడారు. తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1170వ కార్యక్రమంగా ఆదివారం మహతి కళాక్షేత్రంలో ఉగాది పురస్కారాల



ప్రధానోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్ ఎ. మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన వారిని గుర్తించి ప్రతి ఏటా క్రమం తప్పకుండా గత 25 ఏళ్లుగా తిరుపతి సిటీ ఛాంబర్ నిర్వాహకులు ఉగాది పురస్కారాలతో ప్రోత్సహిస్తూ సమాజ హితం కోసం కృషి చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అనంతరం ప్రముఖ సంఘ సేవకులు, వైద్యులు, నాటక రంగ ప్రముఖులు, క్రీడాకారులు, పారిశ్రామిక వేత్తలు డి.రామకృష్ణ, కేవీ, రాంగోపాల్, కొత్తపల్లి మునిరత్నంకు జీవిత సాఫల్య పురస్కారాలు అందించి సత్కరించారు. అలాగే డాక్టర్ కె.బాలసుబ్రమణ్యం, ఏఎస్ఆర్ఎన్, సాయిబాబు, డాక్టర్ రామకృష్ణమూర్తి, డాక్టర్ బి.మమత, ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఉమా ముద్దుబాల, ఎస్.ప్రియాంక, వి.పద్మావతి. కె.ఖాదర్వల్లిలకు ఉగాడు పురస్కారాలు, పి.జనార్ధన్, మారియా తనీమ్, మాధురి, కావ్యశ్రీలకు ప్రత్యేక గౌరవ పురస్కారాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్ష, కార్యదర్శులు ఆయూబా ఖాన్, షణ్ముగం యాదవ్, చైర్మన్ కేఎస్. వాసు, ఉపాధ్యక్షుడులు ప్రొఫెసర్ జయకుమార్, డాక్టర్ కరుణానిధి, స్వరాజ్యలక్ష్మి, వేణు పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీవారాహి మహా రథయాత్ర

### - వారహీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** లోకకల్యాణార్థం, ప్రజా సుభిక్షతను కాంక్షిస్తూ శ్రీఆదివారాహి శక్తి టెంపుల్ ట్రస్ట్, త్రిశక్త వారాహి పీఠ సంయుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీవారాహి మహా రథయాత్ర ఆదివారం తిరుపతిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలితగా జీవకోనలోని శ్రీజీవలింగేశ్వరస్వామి ఆలయం వద్ద శ్రీవారాహి దేవి కొలువైన రథానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూజలు చేసి రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నె ఆరణి మాట్లాడుతూ సమాజ హితం, ప్రజల సుభిక్షతను కాంక్షిస్తూ శ్రీవారాహి మహా రథయాత్ర చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లపై వారాహి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీవారాహి దేవి కృపా కటాక్షాలు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జీవకోన, రాజీవ్ గాంధీ కాలని, సత్యనారాయణపురం, లీలామహల్ సర్కిల్ పాత మున్సిపల్ కార్యాలయం, గిరిపురం సర్కిల్, జ్యోతి థియేటర్, ఎన్టీఆర్ సర్కిల్, కృష్ణాపురం తాణా, నాలుగు కాళ్ల మండపం మీదుగా ఇందిరామైదానం వరకు శ్రీవారాహి యాత్ర సాగింది. సాయంత్రం 7. గంటలకు ఇందిరామైదానంలో శ్రీఆదివారాహి శక్తిపీఠం మహారుద్ర స్వామి, త్రిశక్తి వారాహి శక్తిపీఠం యాగరుషి వారాహి స్వామి ఆధ్వర్యంలో ఉచితంగా శ్రీవారాహి మహా యాగం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం కృష్ణాపురం తాణా వద్ద భక్తులకు కార్పొరేటర్ నరసింహ, మహారుద్ర స్వామి కలసి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, శ్రీవారాహి ట్రస్టు గౌరవ అధ్యక్షులు మబ్బు దేవ నారాయణ రెడ్డి, కార్పొరేటర్ అన్నా అనితా, బిజి కృష్ణ యాదవ్, బాల, జనసేన నాయకులు భాను చౌదరి, గోపి రాయల్, పార్థు, చెన్నారెడ్డి కాలనీ వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

## నేడు మహా కుంభపై రౌండ్ టేబుల్ సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి మహాకుంభ 2025 సంబంధించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో విభిన్న అకడమిక్ సంస్థలు పాల్గొని మహాకుంభ 2025 గురించి సుదీర్ఘంగా జరుగుతుందన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: నేడు చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## శ్రీవారి "లడ్డూ"లో కల్తీ నెయ్యి వాడడం దుర్మార్గం : నటుడు బాలాజీ

**తిరుపతి, ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆ తిరుమల శ్రీనివాసుడి ప్రీతిపాత్రమైన లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడడం పరమ దుర్మార్గమని,ఈ చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలుగు సినిమా సీనియర్ నటుడు బాలాజీ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి టిడిపి బీసీ సెల్ నాయకులు జగన్నాథంతో కలిసి ఆయన మాట్లాడుతూ తాను గత 45 ఏళ్లుగా తిరుమల శ్రీవారి దర్శనానికి క్రమం తప్పకుండా వస్తున్నానని తెలియజేశారు.గతంలో లడ్డు నాణ్యతతో కూడిన సువాసనలు వెదజల్లుతూ ఇంకా ఇంకా తినాలి అనిపించే విధంగా ఉండేదని అన్నారు. అయితే గత ఐదేళ్లుగా లడ్డూలోని నెయ్యి శాతం తగ్గి,అలాగే అందులో వేసే జీడిపప్పు,ఎండు ద్రాక్ష, కుంకు మపువ్వు శాతం తగ్గడంతో లడ్డు నాణ్యత తగ్గిందని తద్వారా రుచి తగ్గడమే కాకుండా..ఎక్కువ రోజులు పెట్టుకోవడానికి వీలు లేకుండా పోయిందని వాపోయారు. దేశవ్యాప్తంగా శ్రీవారి కోట్లాదిమంది భక్తులు పరమ పవిత్రంగా అలాగే అత్యంత ఇష్టంగా భావించే లడ్డూ తయారీలో భాగంగా ఆ లడ్డుకు కావలసిన నెయ్యిలో ఆవు కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె కలిసిందని నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ (ఎన్డిటిబి) పరీక్షించి ఇచ్చిన నివేదికలో తేలిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగింది అన్నారు.ఆ విషయం విన్న ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం



చేశారు.హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరూ కలియుగ వైకుంఠం ఆ శ్రీనివాసుడి దర్శనం చేసుకుంటే చాలని భావిస్తారు.ఒకవేళ దర్శనం చేసుకోకపోయినా తెలిసినవారు ఎవరైనా తిరుమలకు వెళ్లి దర్శనం చేసుకుని,అక్కడి శ్రీవారి ప్రసాదమైన ఆ లడ్డూలను తీసుకొచ్చి ఇస్తే..కళ్ళకు అద్దుకొని అత్యంత ప్రీతిప్రాయంగా స్వీకరిస్తారు. అలాంటి లడ్డూలో కూడా గత వైసిపి పాలనలో కమిషన్ లకు కక్కుర్తి పడి కేజీ నెయ్యి సుమారు 1000 రూపాయలు పలుకుతున్న ప్రస్తుత తరుణంలో.. 320 రూపాయలకు ఏఆర్ కాంట్రాక్టర్‌కు అప్పగించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే గత కాంట్రాక్టర్ను మార్చి అంతకుముందున్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ద్వారా నెయ్యిని అందజేస్తున్న నందిని సంస్థ నుంచి సరఫరా చేస్తున్న నెయ్యితో తయారుచేసిన లడ్డూలు పూర్వపు రుచి, సుచిని తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు.

# ఎన్నికల ప్రతి హామీ ఎన్డీఏ ప్రభుత్వం నెరవేరుస్తుంది : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేర్చి ప్రజలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎస్టీవి నగర్ రామాలయం ఆదివారం వద్ద ప్రజావేదికను నిర్వహించారు. ఇందులో12 నుంచి 17వ డివిజన్ ప్రజలు పాల్గొని తమకు అందిన సంక్షేమాలను తెలియజేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ అమలుతో ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడం మొదలు పెట్టిందని చెప్పారు. ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమే కాకుండా పెన్షనర్లకు పెన్షన్ అందిస్తున్న ఘనత ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ 17వేల మందితో మెగా డిఎస్సీని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు ప్రకటించారని చెప్పారు. ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగల భర్తీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ ల నిర్మాణాల వేగవంతానికి, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం శుభపరిణామమని చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రజలకు ఇది మంచి ప్రభుత్వంలో చెప్పడమే కాక వారి సమస్యలు విని పరిష్కరించిందేంకు ప్రజావేదిక దోహదపడుతోందని తెలిపారు. అనంతరం వందరోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను స్థానికులకు ఎమ్మెల్యే అందించడంతో పాటు ఇళ్లకు స్టికర్స్ అతికించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సిఎంఎం కృష్ణవేణి, అర్బన్ తహశిల్దార్ భాగ్యలక్ష్మి, మాజీ ఎంపి పనభాక లక్ష్మి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, పులుగోరు మురళీ, శ్రీధర్ వర్మ, ఎం. కృష్ణ యాదవ్, బిజి కృష్ణ యాదవ్, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, ఆనంద్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, రమేష్, పవన్, బలరాం, ప్రభాకర్, బాబ్జి, హరి, శీను, పోటుకూరి ఆనంద్, చెన్నారెడ్డి వెంకటేష్, వూస మాధవరావు, కేఎం కే.లోకేష్ పాల్గొన్నారు.




# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం- కాపర్ వైర్ చోరీ

## – మండలంలో పెరుగుతున్న దొంగతనాలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని 16 కె.వి ట్రాన్స్ఫార్మర్ లోఉన్న కాపర్ వైర్ చోరీ జరిగిన సంఘటన వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి సమీపంలో శనివారం రాత్రి జరిగింది. బాధితుల రైతుల కథనం మేరకు వివరాలు.. వెదురు కుప్పం మండలం ఎగువ బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బండి కృష్ణారెడ్డికి చెందిన పొలం బ్రాహ్మణపల్లి– అనుపల్లి ప్రధాన రహదారి పక్క ఉంది. ఈ పొలంలో ఉన్న 16 కె.వి ట్రాన్స్ఫార్మర్లో ఉన్న కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు.. ఎవరు లేని సమయం చూసి ట్రాన్స్ఫార్మర్ను ధ్వంసం చేసి అందులో ఉన్న కాపర్ వైర్ ను అపహరించుకొని వెళ్లినట్లు బాధితులు వాపోతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. అధికారుల స్పందించి కాపర్ వైర్ ను చోరీ చేసిన వ్యక్తులను గుర్తించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఇదే విధంగా మండలంలో పలు గ్రామాలకు చెందిన రైతుల విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లు చోరీకి గురైన విషయంపై వెదురుకుప్పం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసి ఉన్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకొని చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి చోరీకి గురైన వైర్లను రైతులకు ఇప్పించాలని మండలంలోని పలువురు రైతులు పోలీస్ అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా జనసేన నేత కోటా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా భర్త కోటా చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి జన్మదినం వేడుకలు నిర్వహించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం గోశాలలో గోవులకు పసుగ్రాసం దానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ మునిసిపల్ సిబ్బందికి బెడ్ షీట్లు పంపిణీ చేశారు. తొట్టంబేడు మండలం, శివనాదపాలెం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, అన్నదానం కార్యక్రమాలు చేశారు. శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద కేక్ కటింగ్ మరియు అన్నదానం కార్యక్రమాలు చేశారు. రేణిగుంట మండలం తారకరామానగర్ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. రేణిగుంట పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కేక్ కటింగ్ అన్నదానం నిర్వహించారు. రేణిగుంట పట్టణం వినుత కోటా గృహం ఓల్డ్ ఈనాడు ఆఫీస్ పక్కన వద్ద నాయకులకు, కార్యకర్తలు కేక్ కటింగ్, నాయకులకు. కార్యకర్తలకు ఏర్పాటు చేశారు. ఏర్పేడు మండలం వికృతమాల గ్రామం టీసీల్ వద్ద శ్రీ లక్ష్మి నరసింహ అనాధ ఆశ్రమంలో ఫ్యాన్లు వితరణ, కేక్ కటింగ్, అల్పాహారం అందించారు. ఏర్పేడు టౌన్లో కేక్ కోసారు. తొట్టంబేడు హై స్కూల్లో మొక్కలు నాటారు. శ్రీకాళహస్తి అమ్మా ఆశ్రమంలో వృద్దులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మండలం పట్టణ అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**చిట్టమూరు మేజర్ న్యూస్:** పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం చిట్టమూరు గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో షాలేట్ అధ్యక్షతన నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.100 రోజులు పరిపాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన,అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిని గూర్చి వివరించి,ఇంటింటికి స్టిక్కర్ను అంటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పొరపాట్లు చేసి,విమర్శలు మూట కట్టుకోవద్దని,ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు.ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాలన్నారు.ప్రభుత్వాల పనితీరుపై 2024 ఎన్నికల్లో స్పష్టమైన తీర్పునిచ్చిన ప్రజలు మేధావులని,వారిని ఇబ్బంది పెడితే ఉద్యోగస్తులు పైన కూడా తిరగబడే ప్రమాదం ఉందన్నారు.ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధిని కాగితాల్లో మాత్రమే చూపిన అధికారుల తీరు చంద్రబాబు పాలనలో కొనసాగదని హెచ్చరించారు.బహిరంగ రాజకీయ జోక్యాన్ని మానుకుని,పేదల కోసం పనిచేయాలన్నారు.పేదల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచానని వారికి అందుబాటులో ఉండి పని చేస్తానన్నారు.100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చిట్టమూరు మండలానికి 2కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేసి,5.35 కోట్ల రూపాయలతో బయ్య వారి కండ్రిగ నుండి



కొండాపురం వరకు నూతనంగా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ముందుగా రోడ్డు భవనాల శాఖ మినహా,ఆయా శాఖల అధికారులు 100 రోజుల్లో అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. అంతకు ముందు మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే దివంగత సుబ్రహ్మణ్యం నాయుడు (అన్నయ్య నాయుడు) 13వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ ఐవి ప్రసాద్,అన్ని శాఖల అధికారులు,స్థానిక సర్పంచ్ మీదూరు కోటయ్య,టిడిపి మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ,నాయకులు మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,రాజేష్ రెడ్డి,ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యురాలు మాలపాటి అనురాధ,నాయకులు దొడ్డగ చంద్రబాబు,కోటి సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రం సంక్షోభం నుంచి సంక్షేమం వైపు అడుగులు : ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి

- ప్రజల నమ్మకానికి అనుగుణంగానే పాలన
- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రం సంక్షోభం నుంచి సంక్షేమ పాలన దిశగా అడుగులు వేస్తోందని ఇందుకు కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనా ప్రగతే నిదర్శనమని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామపంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం తరఫున నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. అంతకుముందు మొదలిపొద రేవులు, కైగల్ పసల మందమెట్టలలో ఆయన పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గ్రామస్తుల నుంచి అడిగి తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పసలమందమెట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరుమోటారును ఆయన పూజలు చేసి ప్రారంభించారు. అదేవిధంగా తీర్థము గ్రామంలో డ్రైనేజీ పనులకు భూమి పూజ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.అనంతరం జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి పాలన మొదలుపెడితే ఈ ప్రభుత్వం 100 రోజుల్లో ప్రజలకు సంక్షేమం అందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా 13 వేలకు పైగా వేదికలతో కార్యక్రమాలను ప్రారంభించిందని తెలియజేశారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగానే పాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం మూలన పడేసిన గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ఈ ప్రభుత్వం రు.147 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించిందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో వివిధ దశల్లో ఆగిపోయిన పేదల గృహాల పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించి ఇస్తామని మరోవైపు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు.గ్రామాల్లో సమస్యత్మకంగా మారిన రహదారుల నిర్మాణానికి స్థానిక నాయకులు చొరవతో పరిష్కారం చూపితే ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీల నిధులను దారి మళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయగా ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాల బలోపేతానికి ఇచ్చిన హామీలను నెరవేర్చిందని



తెలియజేశారు. ఇక పంచాయతీల పరిధిలోని 14,15 ఆర్థిక సంఘ నిధులను ప్రస్తుత వర్షా బావ పరిస్థితులను గుర్తించుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా వాటికే నిధులు ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యంలతో పాటు మండల, పంచాయతీ చెందిన నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అణిచివేత విధానం మానుకోవాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు లోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం రోజు చిల్లకూరు మండల సమన్వయ కమిటీ ఎ ఇందిర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసిన సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిరుద్యోగులు, కార్మికుల పట్ల, అనుసరిస్తున్న అణిచివేత విధానాన్ని వెంటనే మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పాత ప్రభుత్వం, అనుసరించిన అణిచివేతను కొనసాగిస్తూ ఉందని, ప్రభుత్వాలు మారినా విధానాలు మాత్రము మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఐక్య పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గమని హెచ్చరించడం జరిగింది. అనంతరం చిల్లకూరు మండల సిఐటియు. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా బి గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, యస్ సురేష్ ముత్యాలయ్య, ఇ పెంచలమ్మ, పామంజి మణి, బి చంద్రయ్య వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ ఆలయం నూతన కమిటీ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరులోని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో "సీతారామాంజనేయ" ఆలయానికి నూతన కమిటీ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపకులు పుట్టా శంకరయ్య, అధ్యక్ష, కార్యదర్శులు, రఫీ, సేలం సేకరాచారి, బండి కిష్టయ్యల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. మందిరానికి చైర్మన్‌గా కాకర్ల శ్రీనివాసులు, వైస్ చైర్మన్‌గా వేముల కమలాకర్, కార్యదర్శిగా పి శ్రీనివాసులు శెట్టి, కమిటీ సభ్యులుగా ఆర్ నాగరాజు, సి రమేష్, పి నరేష్, పి గురవయ్య, వెంకటేశ్వర్లు, టి పోలయ్య, బి సునీల్, వి సుధీర్, ఎన్ మునేంద్ర, వై నాగూర్ లను ఎన్నుకున్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫల సరుకుల పంపిణీ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద రెడ్లకు నిత్యావసర సరుకులు ఇచ్చారు. డాక్టర్ సిఆర్ రెడ్డి ఆసరా పథకం ద్వారా డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణిల ఆర్థిక సహకారంతో 20 మందికి, గున్నం సేవా భరోసా కార్యక్రమం ద్వారా గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆర్థిక సహకారంతో 25 మంది పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్రీకి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పేట వెంకటకృష్ణారెడ్డి, గున్నం సేవా ట్రస్ట్ ప్రతినిధి రాజేష్ రెడ్డి, కొత్తపల్లి సనత్ కుమార్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, కిషోర్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణ శివారులోని శ్రీ శ్రీ తాళమ్మ ఆలయంలో వెలసిన గ్రామ దేవతకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగా భవాని ఆలయంలో కూడా భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు విరివిగా పాల్గొ ని గ్రామదేవత శ్రీ శ్రీ తాళమ్మ అమ్మ వారికి పొంగళ్ళు పెట్టి పూజలు నిర్వహించి మ్రొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం కార్య క్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో దేవస్థాన కమిటీ చైర్మన్ చిటెం శ్రీనివాసులు గౌడ్ తో పాటు, ఆలయ కమిటీ నిర్వాహకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## బండ్ల లక్ష్మీపతికి బలిజసేన సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రుయా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులుగా నియమితులైన బండ్ల లక్ష్మీపతి రాయల్ ను బలిజ సేన నాయకులు సత్కరించారు. ఈ మేరకు ఆదివారం అనంత వీధిలోని బలిజ సేన కార్యాలయంలో బండ్ల లక్ష్మీపతి రాయల్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండ్ల లక్ష్మీపతి మాట్లాడుతూ చరిత్ర కలిగిన రుయా ఆసుపత్రిలో ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు పేదలకు సహాయపడేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బండ్ల లక్ష్మీపతి భవిష్యత్తులో మరిఎన్నో ఉన్నతశిఖరాలను అందుకోవాలని శ్రీవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అవిశెట్టి ప్రభాకర్, గురవయ్య, మధు నరేంద్ర, ప్రేమ్ కుమార్, శివచెంగయ్య పాల్గొన్నారు.



## సర్పంచ్ భర్త పై దాడి.... పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు



**ఓజిలి, మేజర్‌న్యూస్ :** కక్షపూరితంగా తేదేపా నాయకులు వైఎస్ఆర్ సీపీ సర్పంచ్ పిండుకూరు మౌనికా రెడ్డి భర్త పిండుకూరు మధుసూదన్ రెడ్డి పై ఆదివారం మధ్యాహ్నం దాడికి పాల్పడ్డారని బాధితుడు తెలియజేశారు. బాధితుడి వివరాల మేరకు మాచవరం గ్రామంలో పిండుకూరు మధుసూదన్ రెడ్డి ఇంటి పక్కనే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులుమురికి నీళ్లు వదులుతున్నారని. గత కొద్దిరోజుల నుంచి మురికి నీళ్లు వదల వద్దని పలుమార్లు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మురికి నీటిని తమ ఇంటిపై ఎందుకు వదులుతున్నావని మధుసూదన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులను ను ప్రశ్నించాడు. దీంతో తేదేపా నాయకులు కొపంతో మధుసూదన్ రెడ్డి పై రాయితో దాడి చేసి తీవ్రంగా కొట్టారు. ఈ దాడిలో మధుసూదన్ రెడ్డి పెదవులు ఘాట్లు ఏర్పడి అతని చొక్కా రక్తపు మరకలు అయ్యాయి. అనంతరం మధుసూదన్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ చేరుకుని దాడి విషయం తెలియజేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## సంచార జాతుల అంగళ్ళను దగ్ధం చేసిన దుండగులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట డివైడర్లపై ఉన్న సంచార జాతులకు చెందిన మూడు దుకాణాలను గుర్తు తెలియని దుండగులు శనివారం అర్ధరాత్రి దగ్ధం చేశారు. సంచార జాతులవారు గత 50 ఏళ్లకు పైగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన స్థలానికి ముందు సంచార జాతులు



దుకాణాలు ఏర్పాటు చేసుకొని ఇబ్బంది కలిగిస్తున్నారని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ ఏడాది జనవరిలో మున్సిపల్ అధికారులు,పోలీసుల సహకారంతో సంచారజాతుల దుకాణాలను తొలగించారు. కాగా వారికి ప్రత్యామ్నాయం చూపకపోవడంతో సంచార జాతులు దర్గా రోడ్ లోని డివైడర్లపై గుడారాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సంచార జాతర దుకాణాలను దగ్ధం చేశారు. తమ వ్యాపారాలకు అడ్డు తగులుతున్నారన్న దురాలోచనతో కొందరు బడా వ్యక్తులు తమ దుకాణాలను దగ్ధం చేశారని సంచార జాతులు ఆరోపిస్తున్నారు. ఆదివారం రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. తమ దుకాణాల దగ్ధం కావడంతో పూర్తిస్థాయిలో నష్టపోయామని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునిర్ భాష ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు 154 వనెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి డిఎస్పి కె నరసింహమూర్తి. తెలుగుదేశం మైనారిటీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం హెల్పింగ్ హాండ్ సంస్థ సభ్యులు డిఎస్పి కె. నరసింహమూర్తికి ఘనంగా సత్కరించి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి.కె నరసింహమూర్తి తెలుగుదేశం మైనారిటీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ మాట్లాడుతూ.. గత 154 నెలలుగా హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ భాష. సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు, సహాయం చేసే ప్రతి ఒక్కడు దేవుడితో సమానమని, అంతటి మహోన్నత వ్యక్తి హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ భాష అంటూ కొనియాడారు. ప్రతి ఒక్కరు తమ వంతు సహాయంగా పేదలకు సహాయం చేయాలని కోరారు, హెల్పింగ్ హాండ్ సంస్థ సేవా కార్యక్రమాలు తాను భాగస్వామ్యమై ప్రత్యేక ప్రతిభావంతులకు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికిపాటి రమేష్, కంత ఉదయ్, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు బాబా ఫరీద్, హరి నాయుడు, ఢిల్లీ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు షఫీ, హెల్పింగ్ హాండ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం నినాదంతో ఇంటింటా ప్రచారం



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో "ఇది మంచి ప్రభుత్వం"అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచి,ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను,ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజులను పూర్తి చేసుకున్న సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" నినాదంతో కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అంతా కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో,గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్,పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ మరియు చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. చిల్లకూరు మండలం,కలవకొండ గ్రామ పంచాయతీ నందు మండల ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, మండల మహిళా అధ్యక్షురాలు నెలటూరు సుప్రజ మరియు సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించారు.

## వృద్ధ దంపతులకు బలిజ ఐక్యవేదిక చేయూత

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలో గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బలిజ వృద్ధ దంపతులు చోపకట్ల జానకి రామయ్య,రాజేశ్వరమ్మ లకు ఆదివారం బలిజ ఐక్యవేదిక సభ్యులు దాతృత్వం చాటుకుంటూ 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఒక నెలకు సరిపడా సరుకులు కూరగాయలు,నూతన వస్త్రాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నైనప్ప, ఏవి కుమార్, ఆకుల కుబేర మణి, మనుబోలు. కోటేశ్వరరావు, నైనప్పగారి. వెంకటేశ్వర్లు, గిరి జయప్రకాష్, మసనం. వి.మహేష్, చిగురాలకుల సురేంద్ర, రాగి శేషగిరి, మధిరి చిట్టిబాబు, గిండి రోహిణి కుమార్, గిండి బాలాజీ,శేషం దశరథ, ఎన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోపించి పారిపోతే ఎలా?... తప్పు చేసుంటే నిగ్గు తేల్చండి

**మేము సిద్ధం..మీరు సిద్ధమా..?**
**టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** దేశ విదేశాలలో సుమారు 140 కోట్ల మంది భక్తులు ఉన్నటువంటి తిరుమల తిరుపతి దేవస్థానానికి ఒక ప్రత్యేక మైన గుర్తింపు ఉంది. అలాగే ఎంతో పవిత్రంగా భావించే ఏడుకొండల వెంకటేశ్వర స్వామి చెంత తయారయ్యే పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగింది అంటూ మాపై ఆరోపణలు చేశారు. మరి ఆ ఆరోపణలను నిజానిజాలను నిగ్గు తేల్చవలసిన అవసరం కూడా ఎంతైనా ఉంది అంటూ టిటిడి మాజీ చైర్మన్, తిరుపతి మాజీ శాసనసభ్యుడు భుమన కరుణాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అలాగే మిగిలిన ప్రభుత్వంలోని మంత్రులు చేసిన ఆరోపణలపై స్పందిస్తూ ఇప్పుడున్నది మీ ప్రభుత్వమే, మేమే మిమ్మల్ని అడుగుతున్నాం మేము తప్పు చేసి ఉంటే ఏ శిక్షకైనా సిద్ధం అంటూ సవాల్ విసిరారు. ఆరోపణలు చేయడం కాదు వాటిని నిరూపించాలంటూ కోరారు. మేము కోరుతున్నది కూడా సిబిఐ చేతకాని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేతకాని విచారణకు సిద్ధమని ఆయన తెలియజేశారు. నిజానిజాలు నిగ్గు తేడాలంటే కచ్చితంగా విచారణ జరగవలసిందేనన్నారు. మేమే మిమ్మల్ని అడుగుతున్నాం విచారణకు సిద్ధం మరి మీరు సిద్ధమా అంటూ పదే పదే నొక్కి ప్రశ్నించారు. గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా 14సార్లు కల్తీ నెయ్యి వచ్చింది అంటూ తిప్పి పంపిన సంగతి గుర్తుందా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. 140 కోట్ల మంది భక్తుల మనోభావాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అవమానపరిచారని అంటూ, రాష్ట్ర ప్రజలకు మంచి చేయవలసిన ఒక ముఖ్య మంత్రి ఇలా తనే దిగజారి మాట్లాడటం అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత టిటిడి ఈఓ మాటలో ఎంతో వ్యత్యాసముందని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా ఒక మాట ముఖ్యమంత్రి ఆరోపణ తర్వాత మరో రకంగా మాట మార్చడం అన్యాయమన్నారు. తిరుమలకు చేరుకునే నెయ్యి విషయంలో మూడు రకాల, మూడు ప్రాంతాల్లో పరిశీలన చేస్తారని, ఆ పరిశీలనలో ఎక్కడైనా తేడా వచ్చినా, సందేహం వచ్చినా వెను వెంటనే ఆ నెయ్యిని తిరిగి పంపించి వేయటం జరుగుతుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు తెలియనది కాదన్నారు. ఎన్‌డిజిపి వనస్పతి కలిపినటువంటి నెయ్యిని తెలిసి తిరిగి మైసూర్ ల్యాబ్‌కు పంపించారా లేదా అంటూ ఆయన ప్రశ్నించారు. తిరుమలకు పంపించే నెయ్యి విషయంలో ఎంత పారదర్శకతగా ఉంటుందో ముగ్గురు కమిటీలతో కూడినసభ్యులు ఉంటారన్న సంగతి తెలుసా ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కమిటీలో ఉన్నటువంటి ముగ్గురు కూడా ఇప్పుడు మీ ప్రభుత్వంలోనే ఉన్నారని వారిని అడిగిన నిజాలు తెలుసుకోవాలన్నారు. మీ ప్రభుత్వంలో మంత్రి పార్థసారథి, అలాగే మరో ఇద్దరి లో, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కేంద్రంలోని రక్షణ శాఖ మంత్రి అయిన అమిత్‌షాకు ఎంతో ఆప్తుడైన మిత్రుడు బైద్యనాథ్ కృష్ణ స్వామి లాంటి వారు కూడా కమిటీలో ఉండేవారని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు పదే పదే నాస్తికుడు నాస్తికుడు అని నన్ను ఎగతాళి చేస్తున్నారని అయితే మీరు నాస్తికుడని మా ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్న సంగతి మరిచిపోయినట్టు ఉన్నారని ఇప్పుడు గుర్తు చేస్తున్నారంటూ సంస్కృత విద్యాపీఠాన్ని స్థాపించింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడని, అలాగే భజ గోవిందం అంటూ కులాలకు అతీతంగా ప్రతి ప్రాంతంలో దేవాలయాల నిర్మాణం కృషి చేశామన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైతం వేద విద్యాలయాన్ని అభివృద్ధి దేశ దేశాల నుండి పీఠాధిపతులను పిలిపించి యోగ యాగాలు, హోమాలు లాంటివి చేయడం జరిగిందన్నారు. తిరుమల అభివృద్ధికి గతంలో వైయస్సార్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎంతో చేశామని అసలు మీరు ఏమి చేశారు. ప్రజలకు అస్సలు మీరు ఏమి చేశారో ప్రజలకు చెప్పకుండా డొంక తిరుగుడు విషయాలతో మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి నూరురోజులు అవుతున్నా ఇప్పటివరకు ఒక మంచి కార్యక్రమాన్ని చేయకపోగా వాటిని కప్పిపుచ్చుకోవడానికి గాను హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా కల్తీ లడ్డు పేరిట ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. ఒకవేళ మేము తప్పు చేసి ఉంటే దేవదేవుడైన వెంకటేశ్వరస్వామిని నేను కోరుతున్నది నాకు శిక్ష వేయమని, ఒకవేళ మీరు అబద్ధం చెపుతుంటే అదే శిక్షను మీకు కూడా వేయాలని ఆయన ఆవేదనతో తెలిపారు. స్వామివారి చెంత అన్యాయం జరిగిందంటూ, అపవిత్రత అయిందంటూ ముఖ్యమంత్రే స్వయంగా మాట్లాడుతూ యాగాలు, హోమాలు పేరిట స్వామీజీలను భయభ్రాంతులకు గురి చేయటం తగదన్నారు. ఇప్పటికైనా ప్రజలలో కలిగిన భయాలను ప్రభుత్వమే బాధ్యత వహించి తొలిగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేవదేవుని కొలిచే భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున చాలా జాగ్రత్తగా మాట్లాడవలసిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి, వంతుపాడే మంత్రులు, నాయకులు జాగ్రత్తగా మాట్లాడవలసిన అవసరం ఉందన్నారు.

# ఊరికి వెళుతున్నారా? తస్మాత్ జాగ్రత్త!

**పోలీస్ నిఘా కెమెరా పెట్టించుకోవడం మరిచిపోకండి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణ ప్రజలకు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు విజ్ఞప్తి చేస్తూ తిరుపతి పట్టణపరిధిలో నివాసముంటున్న వారు కుటుంబ అవసరాల నిమిత్తము లేదా విహారయాత్రల కొరకో లేదా ఇంత అవసర ముల కొరకు ఇంటిలో ఎవరు లేకుండా తాళములు వేసి బయటకు వెళ్ళినపుడు ఇంటిలో దొంగలు పడి విలువైన వస్తువులను దోచుకుని వెళ్లే పరిస్థితి తరచూ జరుగుతూ ఉంటుంది. ఇలాంటివి జరుగకుండా నిలువరించేందుకు పోలీస్ వారు తిరుపతిలో ఇల్లు విడిచి ఊరికి వెళుతున్న వారి ఇళ్లను గుర్తించి వారి ఇంటిపై పోలీస్ కెమరా, నిఘా, గస్తీ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పోలీసువారు మీ భద్రత మా బాధ్యత అనే నినాదంతో సరికొత్తగా సాంకేతిక పరిజ్ఞానంతో (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) పేరుతో ఒక అప్లికేషన్ డిజైన్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావడము జరిగినది. ఇల్లు విడిచి ఊరికి వెళ్తున్నవారు తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్ లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ వారికీ సమాచారం ఇస్తే వారి ఇంటినందు పోలీస్ వారు కెమెరాను ఏర్పాటు చేస్తారు. అనుకోని దొంగతనం లాంటి ఘటనలు జరిగితే ఈ కెమెరాలోని టెక్నాలజీ ద్వారా పోలీస్ కంట్రోల్ రూమ్‌కి సెన్సార్ ద్వారా మేసేజ్ అందుతుంది. వారు అప్రమత్తమై దగ్గరలో వున్న పోలీస్ సిబ్బందికి తెలియజేసి ఇంటిలోనికి అనుమతిలేకుండా ప్రవేశించిన వారిని అదుపులోకి తీసుకొని మీఇంటిలో ఎలాంటి దొంగతనం జరుగకుండా చూస్తామని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితంగా ఇళ్లలో దొంగతములు జరగకుండా విలువైన సొత్తు పోకుండా నివారించుటకు అవకాసం ఉంటుంది. ఈ కెమెరాలను తిరుపతి పోలీస్ వారు ఉచితంగా ఎర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు. కావున ఇంటిని వదిలి వెళ్ళే వారు కచ్చితంగా కెమెరాలను విరివిగా వినియోగించుకోవలసిందిగా పట్టణ ప్రజలకు తిరుపతి జిల్లా పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా హొటల్ రాజ్ దర్బార్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కెఎస్‌బి గ్రూప్‌కు చెందిన రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్మన్ కేజే శాంతి, కేజే కుమార్ కుమారులు కేజే సురేష్, కేజే మురళిలు నూతనంగా ఏర్పాటుచేసిన రాజ్‌దర్బార్ మల్టీ క్యూస్లన్ రెస్టారెంట్ హొటల్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక తిరుమల బైపాస్ రోడ్డులో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగిరి తిరుపతి ఎమ్మెల్యేలు గాలి భాను ప్రకాష్, ఆరణి శ్రీనివాసులు పాల్గొని వారి చేతుల మీదుగా ఆరంభించారు. రాజ్‌దర్బార్ రెస్టారెంట్ అధినేత కేజే.సురేష్ మాట్లాడుతూ గతంలో తిరుపతి నగరంలో ఎక్కడా లేని విధంగా వివిధ రకాల నాణ్యమైన, శుచి, రుచితో నోరూరించే అన్ని రకాల వంటకాలు అందించడం తమ రెస్టారెంట్ ప్రత్యేకత అని తెలిపారు. ప్రజలు తమ రెస్టారెంట్ సేవలను వినియోగించుకొని ఆదరించాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మబ్బు దేవనారాయణ రెడ్డి, పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, దొడ్డరెడ్డి సిద్ధారెడ్డి, పాలగిరి ప్రతాప రెడ్డి, యర్లపల్లి గోపి, వూసా మాధవరావుతోపాటు పలువురు రాజకీయ నేతలు, నగర ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం... ముగ్గురు మృతి

**సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా,**
**డీఎస్పీ వివి.రమణకుమార్ పరామర్శ**

**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై చిల్లకూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఆదివారం వేకువ జామున ఇంకొన్ని నిముషాల్లో ఇంటికి చేరుతామన్న సమయంలో డ్రైవర్ నిద్రమత్తు మృత్యువు రూపంలో వచ్చింది. నెల్లూరు నగరం వనంతోపుకు చెందిన జగదీష్ కుటుంబ సభ్యులు అరుణాచలం దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరగడం అటు నెల్లూరు.. ఇటు గూడూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిల్లకూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆగి ఉన్న కంటైనర్ లారీని వీరు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు ముందు బాగం నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో వెన్నెల (8) జగదీష్ (50) బాబు(45) అక్కడకక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలో ఉన్న స్థానిక ప్రజలు, పోలీసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెల్సుకున్న మృతుల కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు చేరుకోవంతో ఆ పరిసరాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలానికి వచ్చిన సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఎస్పీ వివి.రమణకుమార్ పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరిశీలించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అవసరమైతే నెల్లూరుకు తరలించాలని సూచించారు.





**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

గూడూరు నియోజకవర్గం :
1. కోట
వెంకటగిరి నియోజకవర్గం :
1. డక్కిలి, 2.బాలాయపల్లి
సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం
చంద్రగిరి నియోజకవర్గం :
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## శ్రీవారి లడ్డూ సంఘటన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల నూనె వినియోగం హేమమైన చర్య అన్ని అపణారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక సి.కిరణ్ కుమార్, హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షుడు మహేష్ డిమాండ్ చేశారు. తిరుమలు ప్రసాదంలో జంతువుల నూనె కలపడాన్ని నిరసిస్తూ హిందూ ఉపాధ్యాయ సమితి, సనాతన ధర్మపరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నాలుగు కాళ్ల మండపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన ప్రసాదాలలో జంతువుల నూనె వాడడం అపచారమని, దీనిని హిందుత్వంపై చేసిన దాడిగా పరిగణించాలని, ఈ అరాచకానికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని కోరారు. సుప్రీం కోర్టు దీనిని సుమోటోగా తీసుకొని సీబీఐ విచారణకు ఆదేశించి నిందుతులు 7ఎవరైనా వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చంద్రశేఖర్. విహెచ్పీ నేతలు రమాదేవి, శేషగిరిరావు శర్మ, మాధవరావు, అశోక్, హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో ఆచార్య సి.కె.జయశంకర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సి.కె.జయశంకర్ ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో చోటు కల్పించడం అభినందనీయమని యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయనను విసి చాంబర్లో ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో ఎస్వియుకు గుర్తింపు రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.



## ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఎస్ సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద టాపిక్ నిబంధనలుపై అవగాహన కార్యక్రమం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు, రైన్ కోట్, ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు, కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి డి.ఎస్.పి.కె నరసింహమూర్తి పాల్గొని ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఎస్ సంస్థ అందజేసిన సామాగ్రిని అందజేశారు. అనంతరం ఎస్ సంస్థ సభ్యులు డి.ఎస్.పి. కె.నరసింహమూర్తి. వన్ టౌన్, టూ టౌన్ పోలీస్, శాఖ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సంస్థ సభ్యులు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. డిఎస్పీ కే .నరసింహమూర్తి మాట్లాడుతూ..ఎస్ సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు, నేడు పోలీస్ శాఖను అభినందిస్తూ ట్రాఫిక్ పోలీసు శాఖ సిబ్బందికి అవసరమైన సామాగ్రిని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వారి వారి వాహనాలను నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోవాని,ప్రతి ఒక్కరు తమకు ఓ కుటుంబం ఉందని గుర్తించుకొని సెల్ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించే డ్రైవింగ్ చేయడం లాంటివి మానుకొని, సురక్షితమైన డ్రైవింగ్ చేస్తూ, వారి గమ్యస్థలానికి చేరుకొని, సంతోషంగా ఉండాలని కోరారు.



# లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిని వదిలిపెట్టొద్దు!

### - ప్రభుత్వానికి ఆముదాల శ్రీహరి విజ్ఞప్తి



**తిరుపతి, ప్రెస్ క్లబ్ మేజర్న్యూస్ :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారికి అత్యంత ప్రియమైన లడ్డును అపవిత్రం చేసి మహా పాపానికి ఒడిగట్టిన వారిని ఏ ఒక్కరిని విడిచిపెట్టొద్దని ప్రభుత్వానికి టిడిపి సీనియర్ నేత ఆముదాల శ్రీహరి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎన్నో పాపాలు అరాచకాలు అవినీతులు జరిగాయి. అయితే ఆఖరికి కోట్లాది మంది శ్రీవారి భక్తులు భక్తితో స్వీకరించే లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు పదార్థాలు నెయ్యిలో కలిశాయని ముఖ్యమంత్రి చెప్పి బాధపడ్డారని అన్నారు.ఈ విషయం విన్న కోట్లాదిమంది భక్తులు ఆవేదన చెందారని గుర్తు చేశారు.2014-19 మధ్య అధికారులు ఉన్న వైసీపీ పాలనలో ఇలాంటి నీచ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ఈ పాపానికి కారణం..అప్పటి ఈవోగా ఉన్న ధర్మారెడ్డి,చైర్మన్ లుగా ఉన్న వైవి. సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి లేనని స్పష్టం చేశారు.కమిషన్ లకు కక్కుర్తి పడి ధర్మారెడ్డి చేశాడా, లేదంటే వైవి.సుబ్బారెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి ఈ దారుణం చేశారా అని ప్రశ్నించారు.గత 50 ఏళ్ళుగా కర్ణాటకలోని నందిని సంస్థ సరఫరా చేస్తున్న నెయ్యిని కాదని తమిళనాడులోని ఏఆర్ డైరీ నుంచి నెయ్యిని కేవలం 320 రూపాయలకు టెండర్లు తీసుకోవడం పలు అనుమానాలకు తాగిస్తోందని అన్నారు. వీరు చేసిన పాపాల కారణంగానే తాజాగా జరిగిన ఎన్నికల్లో గతంలో 151 స్థానాలు సాధించిన వైసీపీ..11 స్థానాలకు పడిపోయిందని ఎద్దేవా చేశారు. ఇలాంటి అరాచక వాదుల నుండి ఆ కలియుగ వైకుంఠం శ్రీనివాసుడిని కాపాడటానికి నారా చంద్రబాబునాయుడుని తిరిగి ముఖ్యమంత్రిని ఆ శ్రీవారే చేశారని ఆనందం వ్యక్తం చేశారు.వైసిపి పాలనలో జరిగిన పాపాల్ని చంద్రబాబు నాయుడు చెబితే.. ఆయనపై వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నోరు పారేసుకోవడం అసహ్యంగా ఉందన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ముగ్గురు ఈవోలు, ఇద్దరు బోర్డు చైర్మన్లు పనిచేయడం జరిగింది అన్నారు.వీరి కాలంలో తిరుమలలో జరిగిన అవినీతి 2000 కోట్లని తేల్చి చెప్పారు.వీరిపై రాష్ట్ర ముఖ్యమంత్రి విజిలెన్స్ కమిటీ ద్వారా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 24 నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమం

**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24న మండలంలో ఉదయం చందం మరియు మధ్యాహ్నం నులుకుంట గ్రామాలలో, 25వ తారీఖున ఉదయం కొత్తపల్లి, మధ్యాహ్నం జీసి పల్లి గ్రామాలలో ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధుల సహకారంతో నిర్వహిస్తారని మండల వ్యవసాయ అధికారి ఎస్.అమృతవల్లి తెలిపారు. ప్రతి మంగళ, బుధవారాలలో వారానికి రెండు రోజులు చొప్పున, వారానికి నాలుగు గ్రామాలలో ప్రతిరోజు రెండు గ్రామాలలో ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామం చొప్పున, పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తారని, ఇందులో వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులు, రైతులతో కలసి పొలాలను సందర్శించి పంటలలో అనుసరించవలసిన నూతన ఆధునిక పద్ధతులు, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడిన పొందే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం,ప్రకృతి వ్యవసాయం, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేస్తూ అందులో వాడే కషాయాలు మరియు ద్రవ, ఘన జీవామృతం వాటి తయారీ పద్ధతులను, మట్టి నమూనా తీసే పద్ధతులు చేసి చూపించడం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక శాఖ, మరియు రైతులకు సంబంధించిన ఇతర శాఖల ద్వారా అమలయ్యే పథకాలు మరియు ఆ శాఖలలో ఉండేటటువంటి నూతన సాంకేతిక పద్ధతులు గురించి రైతులకు తెలియజేసి, రైతులతో చర్చ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతు సోదరులందరూ ఈ కార్యక్రమాలకు హాజరయ్యి నూతన సాంకేతిక పద్ధతులు, వివిధ శాఖల ద్వారా అందజేసే పథకాల గురించి తెలుసుకొని వాటి ద్వారా లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు గౌరవ ప్రజాప్రతినిధులు అందరూ కూడా హాజరు కావలసినదిగా మండల వ్యవసాయ అధికారి ఎస్.అమృతవల్లి కోరారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అక్రమాలకు అడ్డాగా శివయ్య గోపురం!

**శ్రీకాళహస్తి మేజర్న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దళారులకు అడ్డగా శివయ్య గోపురాలు నిలుస్తున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఇన్చార్జి ఈవో మూర్తి కొన్ని మార్పులు చేస్తున్నా మరి కొన్ని చేర్పులు జరుగుతున్నాయి. అవినీతి అక్రమాలు ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గతంలో ఎన్ని విమర్శలు ఆరోపణలు వచ్చినా తాత్కాలిక చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు. ఆలయంలోకి భక్తులు రావడానికి తిరిగి వెళ్ళడానికి నాలుగు గోపురాలు ఉన్నాయి. రెండవ గోపురమైన శివయ్య గోపురం ఇప్పుడు దళారులతో రద్దీగా ఉంది. వాహనాల్లో వచ్చే భక్తులకు మాయ మాటలు చెప్పి ప్యాకేజీలు మాట్లాడుకొని పూజలు దర్శనాలు చేయించి జేబులు నింపుకుంటున్నారు. గత ప్రభుత్వంలో దళారులుగా పని చేసి బాగా అనుభవం ఉన్న వారుఉన్నారు. శివయ్య గోపురం వద్ద రోజుకొక అనధికార దుకాణం వెలుస్తోంది. హోంగార్డులు, సెక్యూరిటీ సిబ్బంది అడిగితే ఆ నాయకుడు చెప్పాడు. ఈ నాయకుడు సిఫారసు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. అధికారులు పట్టించుకోక పోవడంతో హోంగార్డులు, సెక్యూరిటీ సిబ్బంది కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ గోపురం ద్వారా భారీగా ప్యాకేజీ దర్శనాలు జరిగేవి. తిరిగి యధా ప్రకారం జరుగుతున్నాయి. అర్ధరాత్రి జరిగే పూజలను అరికట్టిన దేవస్థానం అధికారులు దళారులు. అనధికార దుకాణాలుపై కూడా చర్యలు చేపడితే భక్తులు దోపిడీకి గురికాకుండా ఉంటారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు కంచు గడపలు దాటి పరిశీలించడం లేదు. కంచు గడపలకు సమీపంలో కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు.

**ఆలయంలోకి ఎవరు వెళ్తున్నారు...**

ఏ విధంగా వెళ్తున్నారని కనీస పరిశీలన కూడా చేయడం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారుతూనే ఆలయంలో అద్భుతాలు జరుగుతాయని అందరూ ఊహించారు. అయితే అద్భుతాలు జరగక పోయినా పాత వ్యవహారాలన్నీ సజావుగా సాగుతున్నాయి. మార్పులు, ప్రక్షాళన కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి. ఇప్పటికైనా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు స్పందించి దేవస్థానాన్ని కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

## దళితులపై కే వి బి పురం పోలీసులు వేధింపులుపై భారత రాష్ట్రపతికి ఫిర్యాదు

**- న్యాయవాది కె. విజయ్ కిరణ్**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబి.పురం మండలం పెరిందేశం హరిజనవాడ దళితులుపై కెవిబిపుర పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం గురించి న్యాయవాది కె.విజయ్ కిరణ్ భారత రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. రాగిగుంట గ్రామంలో గణేష్ ఉత్సవాలలో ప్రసాదం అడిగిన నలుగురు దళిత యువకులను అగ్రకులస్తులు కొంతమంది చితక బాదడంతో పెరిందేశం హరిజనవాడకు చెందిన దళితులకు, రాగిగుంట గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు వారికి కులఘర్షణ మొదలైంది. దీనికి సంబంధించి పలు ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయి. కానీ దీనిని పోలీసులు గ్రామాలు మధ్య గొడవగా చిత్రీకరించడం మాత్రమే కాకుండా ఇరుపక్షాలకు చెందిన అనేకమందిని అరెస్టు చేశారు. కానీ సంఘటనలతో ఎటువంటి సంబంధం లేని వారు కనీసం ఎఫ్ఐఆర్ లో పేర్లు లేని వారు అయిన పెరిందేశం హరిజనవాడకు చెందిన సుమారు 14 మంది దళిత యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ విధంగా విచక్షణా రహితంగా దళిత యువకులను పోలీసులు అరెస్టు చేస్తున్న విషయమై, శ్రీకాళహస్తి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న కలత్తూరు గ్రామానికి చెందిన న్యాయవాది కె.విజయ్ కిరణ్ భారత రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు.